ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మధుసూదన్

వేంసూరు, ఫిబ్రవరి 21: రెవెన్యూ కార్యాలయానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ ఆదేశించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. అధికారులు, సిబ్బందికి సూచనలు సలహాలిచ్చారు. ఆయన వెంట కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 21: మీనవోలు మాజీ సర్పంచ్ రామాల ఆనందరావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. బుధవారం మృతుడి కుటుంబాన్ని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి నివాళి అర్పించారు. ఆయన వెంట జడ్పీటీసీ శీలం కవిత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సాంబశివరావు, నాయకులు చావా రామకృష్ణ, రామకోటయ్య, శ్రీనివాసరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, తోట శ్రీనివాసరావు, స్టాలిన్, రామకృష్ణ, సుజాత, కిశోర్, భాస్కర్, రవి, మల్లికార్జున్‌రెడ్డి ఉన్నారు.

డిప్యూటీ సీఎం భట్టిని కలిసిన డీసీసీబీ చైర్మన్

ఖమ్మం వ్యవసాయం, ఫిబ్రవరి 21: డీసీసీబీ చైర్మన్‌గా ఇటీవల ఎన్నికైన దొండపాటి వెంకటేశ్వరరావు ఉప ముఖ్యమంత్రి భట్టిని మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో బుధవారం ఆయనను కలిసి శాలువాతో సత్కరించారు.

పంటల నమోదు ప్రక్రియ పరిశీలించిన డీఏవో

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 21: మండలంలోని సుబ్లేడు, హస్నాబాద్, రఘునాథపాలెంలో వ్యవసాయశాఖ చేపడుతున్న పంటల నమోదు ప్రక్రియను బుధవారం డీఏవో విజయనిర్మల పరిశీలించారు. పంటల నమోదును సమర్థంగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పర్యటనలో ఏవో సీతారామరెడ్డి ఉన్నారు.

కోర్టు నిర్మాణానికి నిధుల మంజూరుపై హర్షం

మధిర, ఫిబ్రవరి 21: మధిరలో కోర్టు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు విడుదల చేయడంపై మధిర బార్ అసోసియేషన్ నాయకులు బుధవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బోజడ్ల పుల్లారావు మాట్లాడుతూ.. భవన నిర్మాణానికి సర్కార్ నుంచి రూ.24 కోట్లు విడుదల కావడం ఆనందాన్నిచ్చిందన్నారు. భవనం నిర్మాణం పూర్తయితే మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలు

కూసుమంచి, ఫిబ్రవరి 21: విద్యతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించొచ్చని జలగం వెంగళరావు ఇంటర్, డిగ్రీ కళాశాల డైరెక్టర్ రమేశ్ అన్నారు. కూసుమంచిలోని కళాశాలలో బుధవారం ప్రిన్స్పిపాల్ శేఖర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలో ఆయన మాట్లాడారు. కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

'ఈవీఎంల కమిషనింగ్‌పై అవగాహన ఉండాలి'

అవగాహన కల్పిస్తున్న మాస్టర్ ట్రైనర్ శ్రీరామ్

మామిళ్లగూడెం, ఫిబ్రవరి 21: రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఈవీఎంల కమిషనింగ్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు కే.శ్రీరామ్, మదన్‌గోపాల్ సూచించారు. బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్, కంట్రోల్ యూనిట్ల అమరిక, పనితీరు, మాక్‌పోల్, పోలింగ్ సమయంలో వచ్చే సమస్యలపై అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి మాస్టర్ ట్రైనర్లు, వీవో, ఏపీవోలకు ఐడీవోసీలో బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా శిక్షణకు సంబంధించి అంశాలపై మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు.

సీబీఎస్ఈ టెన్త్ పరీక్షలు ప్రారంభం

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 21: సీబీఎస్ఈ టెన్త్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. జంబ్లింగ్ పద్ధతిలో విద్యార్థులకు పరీక్ష కేంద్రాలను కేటాయించారు. పరీక్షల సందర్భంగా విద్యార్థులు ఉదయాన్నే తమకు నచ్చిన దేవాలయాలకు వెళ్లి పూజలు చేశారు. అనంతరం పరీక్షలకు హాజరయ్యారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-1** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **షేక్ నస్రీన్**, W/o: **ఇమామ్ సాహెబ్**, **వయస్సు :** 37 సం॥లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** ఇ.నెం. 11-9-71/2, బురహాన్‌పురం, ఖమ్మం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, అశ్యూరెన్సుల రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్, (లోగా ఖమ్మం అర్బన్ మండలం), రఘునాథపాలెం మండలం, కోయచలక గ్రామ పంచాయితీ పరిధిలో గల కోయచలక రెవిన్యూ గ్రామ సర్వే నెం. 35/8/2 మిం.లే. ఏ వార్డునకు మరియు ఏ బ్లాకునకు చెందనటువంటి ప్లాటు నెం. 399, విస్తీర్ణం : 111-11 చ॥గ॥ లేక తత్సమానం: 92-89 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెం. 4612/2016** గల విక్రయస్థితికి హద్దులు :**తూర్పు:** ప్లాటు నెం. 254, **పడమర :** 25-0 అడుగుల వెడల్పు గల ప్రపోజుడు రోడ్డు, **ఉత్తరం :** ప్లాటు నెం. 398, **దక్షిణం :** ప్లాటు నెం. 400.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **నాగనబోయిన సీత**, W/o: **నాగనబోయిన లక్ష్మణుడు**, **వయస్సు :** 41 సం॥లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** 4-28-4, మెయిన్‌రోడ్, చౌడవరం గ్రామం, వేంసూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రారు మరియు జిల్లా పరిషత్, ఖమ్మం, వేంసూరు మండల పరిషత్, సత్తుపల్లి సబ్ రిజిస్ట్రారు వారి ఇలాకా, చౌడవరం గ్రామ పంచాయితీ, చౌడవరం (ఓ.డబ్ల్యు) గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా చౌడవరం గ్రామంలో వున్న సర్వే నెం. 60/ఎ/ఆ మింజూమలె 605 చ॥గ॥లు, **డాక్యుమెంట్ నెం. 3409/2019** గల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు :**తూర్పు:** రోడ్డు – ఆస్తి కొలత 61 అడుగులు, **దక్షిణం :** నాగబోయిన రాంబాబు గారి స్థలము – ఆస్తి కొలత 89 అడుగులు, **పడమర :** చెన్ను నరసింహారావు గారి స్థలము – ఆస్తి కొలత 61 అడుగుల, **ఉత్తరం :** ఆర్ & బి రోడ్డు – ఆస్తి కొలత 89 అడుగులు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Fifteiaz Syndicate
ఖమ్మం మెయిన్ బ్రాంచ్ (0775)
1-7-70, మధు కాంప్లెక్స్, ఖమ్మం, తెలంగాణ,
cb775@canarabank.com

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇ-వేలం తేదీ & సమయం: 25-03-2024న ఉ. 11.00 గం. నుండి మ. 12.00 గం. వరకు (అమ్మకం ముగిసేంతవరకూ ప్రతిసారీ 5 నిమిషాల కాలవ్యవధిగల అపరిమిత పొడిగింపులతో).
బయానా దాఖలుకు చివరి తేది: 22-03-2024న సా. 4.00 గం. వరకు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన, కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ తెలిపిన విధంగా **కెనరా బ్యాంక్**కు బకాయిలు + దానిపై వర్తించని వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలను రాబట్టుకొనుటకు **''ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన''** విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

1 **రుణగ్రహీత పేరు: అన్నపూర్ణ ఫిల్లింగ్ స్టేషన్,** సర్వే నం. 168AA1, మద్దులపల్లి, ఖమ్మం- 507170. **హామీదారులు/ తనఖాదారులు: అంబటి వెంకటరమణ, తండ్రి. మోటయ్య,** 1-77/1, మద్దులపల్లి, ఖమ్మం రూరల్, ఖమ్మం- 507170
మొత్తం కాంట్రాక్చువల్ బకాయి: రూ. 19.85.215.08 (పంటొమ్మిది లక్షల ఎనభై ఐదు వేల రెండు వందల పదిహేను రూపాయల ఎనిమిది పైసలు మాత్రమే) మరియు వర్తించని వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలు, ఖర్చులు, వ్యయాలతో సహా.
స్థిరాస్తి వివరణ: SRO ఖమ్మం, రిజిస్టర్డ్ లీజు డీడ్ నం. 1650/2016 ద్వారా ఎస్సార్ ఆయిల్ లిమిటెడ్ పేరున లీజుకు ఇవ్వబడిన ఎ. 0-11 గుంటల మొత్తంలో ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మండలం, మద్దులపల్లి రెవెన్యూ గ్రామం, సర్వే నం. 168/AA1లో 10212.4 చ.గజాలు (2-11 గుంటలు) (0-91 హెక్టార్లు) విస్తీర్ణపు భూమి యావత్తూ. SRO కూసుమంచి, రిలింక్విష్‌మెంట్ నం. 479/2012 యొక్క రిజిస్టర్డ్ డీడ్ ప్రకారం **సరిహద్దులు:** తూర్పు: S.K.మహబూబ్ అలీ వ్యవసాయ భూమి, పడమర: కోటి లక్ష్మి వ్యవసాయ భూమి, ఉత్తరం: R&B రోడ్, దక్షిణం: గవర్నమెంట్ డొంక
రిజర్వు ధర: రూ. 2,23,51,600/- బయానా: రూ.22,35,160/-

2 **రుణగ్రహీత పేరు:** S.R. **లైవ్ స్టాక్ ఫారమ్, చిరుమామళ్ళ బసవయ్య (యజమాని),** ఇ.నం. 1-885, సుధారయ్య నగర్, మధిర, ఖమ్మం జిల్లా, తెలంగాణ - 507203. **హామీదారులు/ తనఖాదారులు: సూర్యదేవర రమాదేవి,** ఇ.నం. 1-26, OC కాలనీ, మున్నలూరు, కంచికచర్ల మండలం, ఆంధ్రప్రదేశ్- 507003.
మొత్తం కాంట్రాక్చువల్ బకాయి: రూ. 57,37,912.80 (యాభై ఏడు లక్షల ముప్పై ఏడు వేల తొమ్మిది వందల పన్నెండు రూపాయల ఎనభై పైసలు మాత్రమే) మరియు వర్తించని వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలు, ఖర్చులు, వ్యయాలతో సహా.
స్థిరాస్తి వివరణ: ఖమ్మం జిల్లా, మధిర మండలం, మధిర మున్సిపాలిటీ వార్డ్ నం.1 వద్ద గల సర్వే నం. 34/U & 34/E మొత్తంలో 287.00 చ.గజాల విస్తీర్ణపు ఖాళీ ప్లాట్ యావత్తూ. **సరిహద్దులు:** ఉత్తరం: ప్రభుత్వ భూమి, దక్షిణం: కొండయ్య ప్లాట్ నం. 27, తూర్పు: 30 అడుగుల రోడ్, పడమర: ప్లాట్ నం. 21.
రిజర్వు ధర: రూ.13,65,950/- బయానా: రూ. 1,36,600/-

రిజర్వు ధరలో 10% బయానా మొత్తాన్ని అధీకృత అధికారి, కెనరా బ్యాంక్ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో డిపాజిట్ చేయాలి లేదా **RTGS/NEFT వివరాలు: కెనరా బ్యాంక్, ఖమ్మం శాఖ, A/c No.209272434, IFSC కోడ్: CNRB0000775 అకౌంట్ జమకు 22-03-2024న లేదా ఆలోగా సా. 4.00 గం.వరకు** RTGS/NEFT/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా డిపాజిట్ చేయాలి.

ఆస్తిని 22-03-2024న ఉ.10.00గం. నుండి సా. 4.00గం. మధ్య తనిఖీ చేసుకోవచ్చును

*బ్యాంక్‌కు తెలిసిన తాకట్టు రుణభారాలు లేవు.
*ఆస్తి బ్యాంక్ లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనత క్రింద కలదు.
అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కోసం కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (**www.canarabank.com**) లో ఏర్పాటు చేసిన ''ఇ-ఆక్షన్'' లింక్‌ను రిఫర్ చేయండి లేదా ఏదేని పని రోజున కార్యాలయ వేళలలో **అధీకృత అధికారి, కెనరా బ్యాంక్, ఖమ్మం శాఖ** వారిని సంప్రదించవచ్చును. ఫోన్ నం. **8125905477**

తేది: 19-02-2024, ప్రదేశం: వరంగల్ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్.

స్టైపెండరీ ట్రైనీ కానిస్టేబుళ్ల శిక్షణ ప్రారంభంలో సీపీ సునీల్‌దత్

ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర కీలకం

మాట్లాడుతున్న పోలీస్ కమిషనర్ సునీల్‌దత్

మామిళ్లగూడెం, ఫిబ్రవరి 21: ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర చాలా కీలకమైనదని సీపీ సునీల్ దత్ పేర్కొన్నారు. స్టైపెండరీ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల తొమ్మిది నెలల పోలీస్ శిక్షణలో భాగంగా రామగుండం, వికారాబాద్, నారాయణపేట్ జిల్లాల నుంచి ఖమ్మం సిటీ పోలీస్ శిక్షణ కేంద్రానికి చేరుకున్న 193 మంది సివిల్ పోలీస్ కానిస్టేబుళ్ల శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. పోలీసు యూనిఫాం సమాజంపై జవాబుదారీతనాన్ని పెంచుతుందని అన్నారు. శిక్షణ అనంతరం రోజు వారీ సవాళ్లను ఎదుర్కొంటూ నిరంతరం క్షేత్రస్థాయిలో విధి నిర్వహణ చేయాల్సి బాధ్యత ఉంటుందని అన్నారు. ఈ శిక్షణ కేంద్రంలో అన్ని రకాల మౌలిక వసతులతోపాటు నైపుణ్యత కలిగిన ఫ్యాకల్టీ మంచి శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. సీసీఆర్బీ ఏసీపీ గణేశ్, ఎస్‌బీ ఏసీపీ ప్రసన్నకుమార్, ఏవో అక్తరూ నీసాబేగం, ఆర్ఐలు తిరుపతి, కామరాజు, శ్రీశైలం, అప్పలనాయుడు, సిఐలు అంజలి, వెంకన్న, ఉదయకుమార్ పాల్గొన్నారు.

నేటి నుంచి కేపీఎల్ క్రికెట్ టోర్నీ

టీ షర్టుల ఆవిష్కరణలో మంత్రి తుమ్మల

ఖమ్మం సిటీ, ఫిబ్రవరి 21: ప్రతిష్ఠాత్మక ఖమ్మం ప్రీమియర్ లీగ్ (కేపీఎల్) క్రికెట్ టోర్నమెంట్ గురువారం నుంచి పటేల్ స్టేడియం లో ప్రారంభం కానుంది. ఈ మేరకు దేశీయంగా రంజీ స్థాయి క్రికెటర్లు పాల్గొనే ఈ టోర్నీకి నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. టోర్నీని డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు తుమ్మల, పొంగులేటి ప్రారంభించనున్నారని ఆర్గనైజర్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ తెలిపారు. క్రీడాకారులకు అందించే టీషర్టులను మంత్రి తుమ్మల బుధవారం ఆవిష్కరించారు.

రఘునాథపాలెం, ఫిబ్రవరి 21: త్వరలోనే కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ కమిటీల ఏర్పాటు ఉంటుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని చింతగుర్తి గ్రామంలో మాజీ సర్పంచ్ తమ్మిన్ని నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. నాయకులైనా, కార్యకర్తలైనా ప్రజల్లో నుంచే రావాలని అన్నారు.

రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి..

ఉద్యాన శాఖ డీడీ మధుసూదన్

రైతులతో మాట్లాడుతున్న డీడీ మధుసూదన్

ఖమ్మం వ్యవసాయం, ఫిబ్రవరి 21 : వ్యవసాయ మార్కెట్‌కు పంట ఉత్పత్తులను విక్రయానికి తరలించిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, తెచ్చిన సరుకుకు ఆశించిన ధర లభించే విధంగా చూడాలని రాష్ట్ర ఉద్యాన శాఖ ఉప సంచాలకుడు ఎంవీ మధుసూదన్ అన్నారు. ఖమ్మం నగరంలోని వ్యవసాయ మార్కెట్‌ను ఉన్నత శ్రేణి కార్యదర్శి ప్రవీణ్‌కుమార్‌తో కలిసి బుధవారం ఆయన సందర్శించారు. రైతులు మార్కెట్‌కు తీసుకొచ్చిన మిర్చి పంటను పరిశీలించారు. మార్కెట్‌లో ప్రస్తుత ధర గురించి అడిగి తెలుసుకున్నారు. అధికారులు నిత్యం మిర్చి యార్డును సందర్శించి రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ఆయన వెంట జిల్లా ఉద్యాన శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ బీవీ రమణ, ఉద్యాన అధికారి మీనాక్షి, వ్యవసాయ శాఖ అధికారులు అనూష, బాలప్రకాశ్, శరత్‌బాబు, గ్రేడ్ టూ అధికారి బజార్ తదితరులు ఉన్నారు.

వెంకయ్యనాయుడిని కలిసిన తాతా మధు

వెంకయ్యనాయుడికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్సీ తాతా మధు

ఖమ్మం, ఫిబ్రవరి 21: మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడిని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం అధ్యక్షుడు తాతా మధు సూదన్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని వెంకయ్యనాయుడి నివాసంలో ఆయనను పుష్పగుచ్ఛం అందజేశారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలకు : ఎమ్మెల్యే రాగమయి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 21: విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని, కష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. బుధవారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జరిగిన వార్షికోత్సవం, ఫేర్‌వెల్ వేడుకల్లో ఆమె మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు తన అత్త మట్టా ఆరోగ్యం జ్ఞాపకార్థం కళాశాలకు రూ.లక్ష సాయం ప్రిన్సిపాల్‌కు అందజేశారు.

పెనుబల్లి, ఫిబ్రవరి 21: ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నతమైన విద్య అందుతుందని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. బుధవారం మండలంలోని అడవిమల్లెల గురుకుల పాఠశాలలో అన్యూవల్ డే వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆమె ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని, ప్రతిఒక్కరూ మంచిగా చదువుకొని మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

డ్రెయిన్లలో సిల్ట్ తొలగించాలి: కేఎంసీ మేయర్

సిల్ట్ తొలగింపు పనులను పరిశీలిస్తున్న కేఎంసీ మేయర్ నీరజ

ఖమ్మం, ఫిబ్రవరి 21: నగరంలోని 41వ డివిజన్ కవిరాజ్‌నగర్ రోడ్డు నెంబర్ 6 నుంచి సీక్వెల్ రోడ్డు మినీ ట్యాంక్‌బండ్ ఏరియా వరకూ చేపట్టిన మేజర్ బాక్స్ డ్రెయిన్ పూడిక పనులను కేఎంసీ మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. డివిజన్‌లోని సీక్వెల్ రోడ్డులోని మొత్తం మేజర్ బాక్స్ డ్రెయిన్లలో సిల్ట్‌ను తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. డివిజన్ జవాన్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

విభాగాల సమీక్షలో కేజీఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరరావు


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరరావు

ఖమ్మం సిటీ, ఫిబ్రవరి 21: అధికారులు, సిబ్బంది అయినా తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఖమ్మం ప్రభుత్వ మెడిక కాలేజీ (కేజీఎంసీ) ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరరావు స్పష్టం చేశారు. కళాశాల, జిల్లా వైద్యశాల యంత్రాంగాలతో నగరంలోని తన చాంబర్‌లో బుధవారం నిర్వహించిన వేర్వేరు సమీక్ష సమావేశాల్లో ఆయన మాట్లాడారు. కళాశాలలో ఏ విధమైన సమస్య ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని, విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని సూచించారు. ఆసుపత్రిలో విధులు నిర్వహించాల్సిన యూరాలజిస్ట్ డాక్టర్ రాఘవేంద్ర విధులకు డుమ్మా కొడుతున్న నేపథ్యంలో తక్షణమే రాజీనామా సమర్పించాలని ఆయనను ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరరావు ఆదేశించారు. మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్ కిరణ్‌కుమార్, హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

నాట్యంలో న్యూఇరా విద్యార్థినుల ప్రతిభ

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 21: విజయమాధవి సేవా సాంస్కృతిక అకాడమీ నిర్వహించిన నేషనల్ లెవల్ డాన్స్ ఫెస్టివల్‌లో తమ పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబర్చినట్లు నగరంలోని న్యూఇరా పాఠశాల చైర్మన్ ఐవీ రమణారావు తెలిపారు. తమ పాఠశాలలో 4, 8 తరగతులు చదువుతున్న భవిష్య వర్ధిని, జయని రుచికలక్ష్మిలు కూచిపూడిలో అద్భుతమైన ప్రతిభ కనబర్చి నాట్యమయూరి అవార్డు అందుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థినులను బుధవారం వారి పాఠశాలలో స్కూల్ బాధ్యులు అభినందించారు.

అర్జీలకు తక్షణ పరిష్కారం చూపాలి

తహసీల్దార్ కార్యాలయ తనిఖీలో ఏసీ మధుసూదన్‌నాయక్

రఘునాథపాలెం, ఫిబ్రవరి 21: సమస్యలపై తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రజల అర్జీలకు తక్షణ పరిష్కారం చూపాలని అడిషనల్ కలెక్టర్ (ఏసీ) మధుసూదన్‌నాయక్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రఘునాథపాలెం తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారను. మే సేవ కేంద్రాల ధ్రువపత్రాలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు. తహసీల్దార్ లూథర్‌విల్సన్, నయాబ్ తహసీల్దార్, గిర్దావర్లు పాల్గొన్నారు.

శివరాత్రి జాతర ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

మాట్లాడుతున్న ఆర్డీవో గణేష్

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 21: తీర్థాల సంగమేశ్వరస్వామి ఆలయ సన్నిధిలో వచ్చే నెల 4న నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి జాతరకు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ఆర్డీవో గణేష్ ఆదేశించారు. ఆలయ ప్రాంగణంలో బుధవారం ఎంపీపీ బెల్లం ఉమ అధ్యక్షతన వివిధశాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. భక్తులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. జాతరలో పారిశుధ్య చర్యలు పక్కాగా ఉండాలన్నారు. అనంతరం శాంతి భద్రతల పరిరక్షణ, పార్కింగ్, ట్రాఫిక్ నివారణ చర్యలపై రూరల్ సీఐ రాజిరెడ్డి పోలీస్‌సిబ్బంది, నిర్వాహకులకు సూచనలిచ్చారు. సమావేశంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీరాం, తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

బంజారాల ఆరాధ్యదైవం సేవాలాల్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

కారేపల్లి, ఫిబ్రవరి 21: బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్ అని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో బుధవారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయిలో సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లో సేవాలాల్ ఆలయం నిర్మించాలని తాను ప్రభుత్వాన్ని కోరినట్లు వెల్లడించారు.

'కాలుష్యాన్ని ఎదుర్కొంటున్నాం.. న్యాయం చేయండి' అంబేద్కర్‌నగర్‌వాసుల నిరసన

సోలార్ స్తంభాలను తొలగిస్తున్న మహిళలు

సత్తుపల్లి రూరల్, ఫిబ్రవరి 21: 'సింగరేణి యాజమాన్యం మాకు అరకొర నిధులు కేటాయిస్తున్నది. మా బాగోగులను